RNI-TELTEL/2017/72695

25 జూన్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :110

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కాంగ్రెస్ అనేది ఒక పెద్ద ప్యాకేజ్ పార్టీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎం కేసీఆర్ పై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీఆ ర్ ఎస్ కు సీట్లు తగ్గుతాయన్న సంకేతాలతో కేసీఆర్ కాంగ్రెస్ ను లేపే పనిలో ఉన్నారని ధ్వజమెత్తారు. మోడీ 9 ఏళ్ల పాలన పూర్తి

వివరాలు 2లో..

## తెలంగాణలో పోడు భూముల పట్టాల పంపిణీ ఈ నెల 30కి వాయిదా



- గిరిజనులకు పోడు భూముల పట్టాలు
- ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభోత్సవ కార్యక్రమం
- హాజరుకానున్న సీఎం కేసీఆర్
- వారి సొంత నియోజకవర్గాల్లో పట్టాల పంపిణీ చేయనున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

వివరాలు 2లో..

## పలు ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందించాలి

- పట్టణ పేదలకు అలాంటి పథకం తేవాలని కోరిన మంత్రి కేటీఆర్
- వచ్చే బడ్జెట్ లో ఇందుకోసం ఓ పథకాన్ని రూపొందించాలని విజ్ఞప్తి
- పట్టణ జనాభా రోజు రోజుకు పెరుగుతోందని, ఇది సంక్లిష్టంగా మారనుందని వ్యాఖ్య
- హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు కోరిన కేటీఆర్



వివరాలు 2లో..

## డ్రగ్స్ తీసుకోవాలని నాకు చాలాసార్లు ఆఫర్ చేశారు

టాలీవుడ్ లో మరోసారి డ్రగ్స్ కలకలం

నిర్మాత కేపీ చౌదరి కస్టడీలో పలు అంశాల వెల్లడి

ఓ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న హీరో నిఖిల్

డ్రగ్స్ కు అందరూ దూరంగా ఉండాలని పిలుపు

తానెప్పుడూ డ్రగ్స్ జోలికి వెళ్లలేదని వెల్లడి




హైదరాబాద్(శుభ తెలంగాణ): డ్రగ్స్ కేసులో అరెస్టయిన నిర్మాత కేపీ చౌదరి కస్టడీలో వెల్లడించిన అంశాలతో టాలీవుడ్ లో మరోసారి కలకలం రేగింది. కాగా, ఓ అవగాహన కార్యక్రమంలో హీరో నిఖిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ తీసుకోవాలంటూ గతం లో తనకు చాలాసార్లు ఆఫర్ చేశారని నిఖిల్ వెల్లడించారు. కానీ తాను ఎప్పుడూ డ్రగ్స్ జోలికి వెళ్లలేదని స్పష్టం చేశారు. డ్రగ్స్ కు అందరూ

వివరాలు 2లో..

## వెన్నుపోటు పొడిచాడు.. మీకు శిక్ష తప్పదు

వాగ్నర్ గ్రూప్ కు పుతిన్ వార్నింగ్

రష్యాను రక్షించుకునేందుకు ఏమైనా చేస్తా: పుతిన్



- వ్యక్తిగత లబ్ధి కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి ద్రోహం చేస్తున్నాడన్న పుతిన్
- ద్రోహులు ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరిక
- రష్యాలో అంతర్యుద్ధం జరగకుండా అడ్డుకుంటానని వ్యాఖ్య

హైదరాబాద్(శుభ తెలంగాణ): వ్యక్తిగత లబ్ధి కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి ద్రోహం చేస్తున్నాడని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమయంలో దేశ ప్రజలను రక్షించుకునేందుకు తాను ఏమైనా చేస్తానని హెచ్చరించారు. అలాంటి ద్రోహులు ఫలితం అనుభవించక

వివరాలు 2లో..

# ఢిల్లీకి రండి

### బీజేపీ పెద్దల నుంచి పిలుపు.. ఢిల్లీకి వెళ్లిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



- తెలంగాణలో పార్టీ పరిస్థితులపై బీజేపీ పెద్దల ఆరా
- ఢిల్లీకి రావాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పిలుపు
- వెంటనే బయలుదేరి వెళ్లిన మంత్రి
- ఇప్పటికే ఢిల్లీకి రావాలంటూ ఈటల, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పిలుపు
- పార్టీలో ఆధిపత్య పోరుకు చెక్ పెట్టాలనుకుంటున్న అధిష్ఠానం

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో పార్టీ పరిస్థితులపై బీజేపీ అధిష్ఠానం దృష్టిసారిం చింది. తాజాగా ఢిల్లీ రావాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. దీంతో, హైదరాబాద్‌లో నేటి కార్యక్రమా లను రద్దు చేసుకున్న ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇప్పటికే సీనియర్ నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఢిల్లీకి రావాలని అధిష్ఠానం ఆదేశించింది. కర్ణాటక ఫలితాల తరువాత తెలంగాణలో బీజేపీ దూకుడు కాస్తంత తగ్గిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ స్తబ్దతను తొలగించి

వివరాలు 2లో..

## రష్యాకు త్వరలో కొత్త అధ్యక్షుడు వస్తాడు



- పుతిన్ తమ విషయంలో పొరబడ్డారని, తాము దేశభక్తులమన్న ప్రిగోజిన్
- ఏ ఒక్కరు కూడా లొంగిపోవడం లేదని వెల్లడి
- పుతిన్ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

## కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలో మార్పు వచ్చింది



- కవిత విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందేనన్న రాజగోపాల్ రెడ్డి
- హైకమాండ్ కు ఇదే విషయాన్ని వివరిస్తానని వెల్లడి
- తాను ప్రస్తుతం బీజేపీలోనే ఉన్నానని వ్యాఖ్య

వివరాలు 2లో..



## కర్ణాటకలో 30 శాతం ఐతే తెలంగాణలో 50 శాతం కమీషన్

బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందమన్న ఠాక్రే

తెలంగాణలో బీజేపీతో వైరం అంటూ.. ఢిల్లీలో కలుస్తున్నారని ఆగ్రహం

వివరాలు 2లో..

ఎమ్మెల్సీ కవితపై చర్యలేవని నిలదీసిన కాంగ్రెస్ ఇంచార్జ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటేనని తెలంగాణ కాంగ్రె స్ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే ఆరోపించారు. ఆయన యూత్ కాంగ్రెస్ నేతలతో నేడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ ఎస్ మధ్య లోపా యికారి ఒప్పందం ఉందన్నారు.

## టాలీవుడ్ మత్తు వదలదా?

కేపీ చౌదరి పబ్స్ పార్టీల్లో.. 312 మంది సెలబ్రిటీలు, పొలిటీషియన్స్, వీవీపీలు



- కేపీ చౌదరి డ్రగ్స్ దందాలో ట్విస్ట్.. బ్యాడ్మింటన్ ప్లేయర్ ఇంట్లో డ్రగ్స్ పార్టీ
- స్నేహిత హిల్స్ లోని సిక్కిరెడ్డి ఇంట్లో లావిష్ పార్టీ
- హాజరైన 12 మంది సెలబ్రిటీలు.. కేపీ డ్రగ్స్ సప్లై చేసినట్లు ఆరోపణలు
- తమ ఇంట్లో అలాంటి పార్టీ జరగలేదని స్పష్టంచేసిన సిక్కిరెడ్డి తల్లి

వివరాలు 2లో..

## 26 ఏళ్ల తర్వాత ఈజిప్టులో అడుగుపెట్టిన భారత ప్రధాని.. ఘన స్వాగతం



- కైరోలో మోదీకి ఘన స్వాగతం పలికిన ఈజిప్టు ప్రధాని
- 1997 తర్వాత ఈజిప్టులో అడుగుపెట్టిన భారత ప్రధాని
- రెండు రోజుల పాటు కొనసాగనున్న మోదీ పర్యటన

వివరాలు 2లో..

# పలు ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందించాలి

గ్రామీణ ఉపాధి హామీ తరహాలో పట్టణ పేదలకు కూడా ఓ పథకం తీసుకు రావాలని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీకి విజ్ఞప్తి చేశారు. వచ్చే బడ్జెట్ లో ఇందుకోసం ఓ పథకాన్ని రూపొందించాలన్నారు. ఢిల్లీలో కేటీఆర్ పర్యటన రెండో రోజు కొనసాగింది. తెలంగాణకు సంబంధించిన పలు ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. పట్టణ జనాభా రోజు రోజుకు పెరుగుతోందని, రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, నగర పాలక సంస్థలకు ఈ వ్యవహారం సంక్లిష్టంగ మారే అవకాశముందన్నారు.
అందుకే గ్రామీణ స్థాయిలో ఉపాధి హామీ పథకం ఉన్నట్లే పట్టణ పేదలకు ఓ పథకం తీసుకు రావాలని కోరారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జాబ్ కార్డులు జారీ చేసి నగరస్థాయిలో వారి సేవలను వినియోగించుకుంటుందన్నారు. అదే సమయంలో హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్ 2 (బీ) పనులకు అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఫేజ్ 1లోని కారిడార్ 3లోని నాగోల్ - ఎల్బీనగర్ మెట్రో విస్తరణకు నిధులు సమకూర్చాలని కోరారు. లింక్ రోడ్లకు, ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టు, హైదరాబాద్ - వరంగల్ మధ్య వేగవంతమైన రవాణా వ్యవస్థ, శానిటేషన్ హబ్ ఏర్పాటు వంటి అంశాలను ప్రస్తావించారు.

## ఢిల్లీకి రండి

- మొదటి పేజి తరువాయి
రాబోయే ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసేలా అధిష్ఠానం అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఇక అసంతృప్త నేతలను బుజ్జగించే అంశంపై కూడా బీజేపీ పెద్దలు దృష్టిసారిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై పార్టీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.
పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌తో పాటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇతర పార్టీలకు వెళుతున్నారన్న వార్తల నేపథ్యంలో పార్టీ పెద్దలు రాష్ట్రంలోని కీలక నేతలను ఢిల్లీకి పిలిపించుకున్నారు. రాష్ట్రంలో బీజేపీ నేతల మధ్య ఆధిపత్య పోరుకు చెక్ పెట్టాలనేది అధిష్ఠానం ఆలోచనగా ఉన్నట్టు సమాచారం.

## కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలో మార్పు వచ్చింది

బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తున్నారనే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ... ఇవన్నీ ఊహాగానాలేనని, ప్రస్తుతం తాను బీజేపీలోనే ఉన్నానని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాల్సిందేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా ఇదే కోరుకుంటున్నారని చెప్పారు. కవిత వ్యవహారంలో మెతక వైఖరి అవలంబిస్తున్నారని ప్రజలు అనుకుంటు న్నారని... ఈ అపోహలను తొలగించుకోవాల్సి ఉందని అన్నారు. పార్టీ హైకమాండ్ కు తాను ఇదే విషయాన్ని వివరిస్తానని చెప్పారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ కు కేంద్ర మంత్రులు అపాయింట్ మెంట్ ఇవ్వడాన్ని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని కోమటిరెడ్డి అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణ ప్రజల్లో కొంచెం మార్పు వచ్చినట్టు కనిపిస్తోందని చెప్పారు. మోదీ, అమిత్ షా తలచుకుంటే తెలంగాణలో ఇప్పటికీ బీజేపీని అధికారంలోకి తెచ్చే అవకాశం ఉందని అన్నారు. తాను కాంగ్రెస్ లో చేరబోతున్నానంటూ మీడియా ఎక్కువ చేసి చూపిస్తోందని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ అనేది ఒక పెద్ద ప్యాకేజ్ పార్టీ

- మొదటి పేజి తరువాయి
చేసుకున్న సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ లో ఇంటింటికి బీజేపీ భరోసా యాత్ర పేరిట నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాదయాత్రను ప్రారంభించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన నేతలను బీఆర్ఎస్ లో విలీనం చేసుకునే దిశగా కేసీఆర్ వ్యూహాలు రచన చేస్తున్నారని విజయశాంతి విమర్శించారు. కాంగ్రెస్ అనేది ఒక పెద్ద ప్యాకేజ్ పార్టీ అని 2018లో గెలిచిన ఎమ్మెల్యేలను
ఎలా అమ్ముకుందో ప్రజలందరికీ తెలుసని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలు చెప్పుకోవాల్సింది పోయి వేడుకల పేరుతో ప్రజల సొమ్మును అప్పనంగా ఖర్చు పెడుతున్నారని ధ్వజమెత్తారు.

## కర్ణాటకలో 30 శాతం ఐతే తెలంగాణలో 50 శాతం కమీషన్

- మొదటి పేజి తరువాయి
ఒప్పందం ప్రకారమే వారు పని చేస్తున్నారని ఆరోపించారు. అందుకే తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు ఢిల్లీ పర్యటన అని ధ్వజమెత్తారు. ఇక్కడ తెలంగాణలో బీజేపీతో వైరం అంటున్నారని, ఢిల్లీలో మాత్రం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలుస్తున్నారని దుయ్యబట్టారు.
ఆ రెండు పార్టీల మధ్య ఎలాంటి ఒప్పందం లేకుంటే ఎమ్మెల్సీ కవితపై చర్యలేవన్నారు. కర్ణాటకలో ఇటీవలి వరకు ఉన్న బీజేపీ ప్రభుత్వానిది 30 శాతం కమీషన్ సర్కార్ అయితే, తెలంగాణలో ఏకంగా 50 శాతం కమీషన్ సర్కార్ నడుస్తోందన్నారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ఒక్క సీటు గెలిచినా తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని సవాల్ చేశారు. బీఆర్ఎస్ ను ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్ కు మాత్రమే ఉందని ప్రజలు నమ్ముతున్నారన్నారు.

## తెలంగాణలో పోడు భూముల పట్టాల పంపిణీ ఈ నెల 30కి వాయిదా

గిరిజనులకు పోడు భూముల పట్టాలను ఈ నెల 30న పంపిణీ చేయనున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఓ కార్యక్రమంలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. అదే రోజున మంత్రులు, ఎమ్మెల్యేలు వారి జిల్లాలు, నియోజకవర్గాల్లో పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్నారు. వాస్తవానికి నేటి నుంచే పోడు భూముల పట్టాలను గిరిజనులకు అందించాలని భావించారు. అయితే, జాతీయ ఎన్నికల కమిటీ తెలంగాణలో ద పర్యటిస్తుండడం, దానికి సంబంధించి జిల్లాల కలెక్టర్లు నిన్న, ఇవాళ శిక్షణ తరగతులు నిర్వహిస్తుండడం, ఈ నెల 29న బక్రీద్ పండుగ ఉండడం వంటి కారణాలతో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని జూన్ 30కి వాయిదా వేశారు.

# పుతిన్ పెంచి పోషించిన మనిషే తిరుగుబాటు.. ఇంతకీ ఎవరీ యెవ్జెనీ ప్రిగోజిన్?

**నిన్నటిదాకా రష్యా తరపున ఉక్రెయిన్‌లో వాగ్నర్ గ్రూప్ యుద్ధం**


**ఇప్పుడు రష్యా సైన్యంపైనే తిరుగుబావుటా ఎగురవేసిన ప్రిగోజిన్**

**పుతిన్, ప్రిగోజిన్ ఇద్దరిదీ ఒకే ప్రాంతం.. 1990ల్లో వీరికి పరిచయం**

**పుతిన్ అధ్యక్షుడయ్యాక ఎదురులేని వ్యక్తిగా ఎదిగిన ప్రిగోజిన్**

**'పుతిన్ షెఫ్'గా, ఆంతరంగికుల్లో ఒకరిగా పేరు**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పెంచి పోషించిన వ్యక్తే ఇప్పుడు ఎదురుతిరిగాడు. నిన్న మొన్నటి దాకా రష్యా సైన్యం కోసం పని చేసి.. ఇప్పుడు అదే సైన్యంపైనే తిరుగుబావుటా ఎగురవేశాడు. సైనిక నాయకత్వాన్ని కూలదోస్తామని ప్రతిన బూనాడు. ఇంతకీ అతడెవరు?
ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలైనప్పటి నుంచి వాగ్నర్ కిరాయి సైన్యం రష్యాకు మద్దతుగా రంగంలోకి దిగింది. వాగ్నర్ గ్రూప్ అధినేత యెవ్జెనీ ప్రిగోజిన్. ముందు దొంగ.. తర్వాత చెఫ్.. ఆ తర్వాత ఏకంగా ఓ ప్రైవేటు సైన్యాన్ని నడిపే వ్యక్తిగా ఎదిగారు. పుతిన్ పొలిటికల్ సర్కిల్‌లో యెవ్జెనీ ప్రిగోజిన్ అంటే తెలియని వారుండరు. ఆయన్ను 'పుతిన్ షెఫ్'గా వ్యవహరిస్తుంటారు. పుతిన్ ఆంతరంగికుల్లో ప్రిగోజిన్ ఒకరు.
1961లో జన్మించిన ప్రిగోజిన్.. 1980ల్లో దొంగతనం, దోపిడీ కేసుల్లో దాదాపు 9 ఏళ్ల జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చాడు. 1990ల్లో పుతిన్, ప్రిగోజిన్‌కు పరిచయం ఏర్పడింది. వీరిద్దరిదీ సెయింట్ పీటర్స్‌బర్గ్‌నే కావడం గమనార్హం. 2000లో పుతిన్ రష్యా అధ్యక్షుడు అయ్యారు.



మరోవైపు ప్రిగోజిన్ రెస్టారెంట్లు ఇతర వ్యాపారాలను విస్తరించాడు. 2001 నుంచి పుతిన్ సన్నిహిత వర్గాల్లో ప్రిగోజిన్ కనిపిస్తూనే ఉన్నాడు.
రష్యా ప్రభుత్వానికి చెందిన సైనిక, పాఠశాల ఫుడ్ కాంట్రాక్టులు ఇతనికే దక్కాయి. ఆ తర్వాత 2014లో వాగ్నర్ పీఎంసీ నిర్వహణలో ప్రిగోజిన్ పాత్ర బయటకు వచ్చింది. క్రిమియా ఆక్రమణలో 'లిటిల్ గ్రీన్‌మ్యాన్' రూపంలో వాగ్నర్ గ్రూప్ హస్తం కూడా ఉంది. 2016లో ప్రిగోజిన్‌పై అమెరికా ఆంక్షలు విధించింది. ఎఫ్‌బీఐ ఇతడిపై 2,50,000 డాలర్ల రివార్డు ప్రకటించింది. వాగ్నర్ పీఎంసీ రష్యా ప్రైవేటు సైన్యం. వాస్తవానికి ఈ పేరుతో ఏ కంపెనీ రిజిస్టరై లేదు. రష్యా సైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కర్నల్ దిమిత్రి ఉత్కిన్ ప్రారంభించాడు. జర్మనీ నియంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నర్ పేరిట దీనిని ప్రారంభించినట్లు చెబుతారు. వాగ్నర్ బృందంలో అత్యధికంగా మాజీ సైనికులే ఉంటారు. వీరికి కొన్ని సందర్భాల్లో సాధారణ రష్యా సైనికుడికంటే చెల్లింపులు ఎక్కువగా ఉంటాయి. వీరు మరణిస్తే కుటుంబానికి దాదాపు 50 వేల డాలర్ల వరకు చెల్లిస్తారు. 2017లో బ్లూమ్‌బెర్గ్ లెక్క ప్రకారం ఈ గ్రూపులో 6,000 మంది ఉన్నారు. ప్రపంచంలోని పలు దేశాల్లో వాగ్నర్ గ్రూప్ కదలికలు ఉన్నాయి. లిబియా సివిల్ వార్, సిరియా, మొజాంబిక్, మాలి, సుడాన్, ది సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, వెనుజువెలా వంటి దేశాల్లో వాగ్నర్ గ్రూప్ ఉంది. ముఖ్యంగా సిరియాలో రష్యా అనుకూల బషర్ అల్ అసద్ ప్రభుత్వాన్ని కాపాడటంలో వాగ్నర్ గ్రూప్.. రష్యా సైన్యంతో కలిసి పనిచేసింది. మొన్నటిదాకా ఉక్రెయిన్‌లోనూ రష్యాకు అండగా వాగ్నర్ గ్రూప్ పోరాడింది. కానీ ఇప్పుడు రష్యాకు వ్యతిరేకంగా ముందుకు సాగుతోది. దీంతో రష్యాలో అంతర్యుద్ధం తప్పదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## డ్రగ్స్ తీసుకోవాలని నాకు చాలాసార్లు ఆఫర్ చేశారు

- మొదటి పేజి తరువాయి
దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. త్వరలోనే తెలంగాణ, భారతదేశం మాదకద్రవ్యాల నుంచి విముక్తి చెందాలని కోరుకుంటున్నానని తెలిపారు.
యువత డ్రగ్స్ జోలికి వెళ్లకుండా స్నేహితులతో కలిసి ఇతర మార్గాల్లో జీవితాన్ని ఆస్వాదించడంపై దృష్టి సారించాలని నిఖిల్ సూచించారు. ప్రయాణాలు చేయండి, విహారయాత్రలకు వెళ్లండి, సైక్లింగ్ చేయండి... ఫుట్ బాల్, క్రికెట్ వంటి ఆటలు ఆడండి, సినిమాలు చూడండి... అంతేతప్ప మత్తుకు బానిసలు కావొద్దు అని సలహా ఇచ్చారు.

## వెన్నుపోటు పొడిచాడు.. మీకు శిక్ష తప్పదు

- మొదటి పేజి తరువాయి
తప్పదని మండిపడ్డారు. వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు నేపథ్యంలో.. రష్యా ప్రజలను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. "సొంతలాభం కోసం వాగ్నర్ గ్రూప్ చీఫ్ ద్రోహం చేస్తున్నారు. ఇది రష్యాకు వెన్నుపోటు. దేశ ద్రోహచర్య. దీనికోసం ఆయుధాలు చేతపట్టినవారిపై కఠిన చర్యలు తప్పవు. దేశ ప్రజలను రక్షించుకునేందుకు ఎలాంటి చర్యలైనా తీసుకుంటాను' అని తీవ్ర హెచ్చరికలు పంపారు. రష్యాలో అంతర్యుద్ధం జరగకుండా శాయశక్తులా అడ్డుకుంటానని, ప్రజలు ఐక్యంగా ఉండాలని కోరారు.వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు రష్యాకు ఘోరమైన ముప్పు అని పుతిన్ అన్నారు. వ్యక్తిగత ఉద్దేశాలతోనే వాగ్నర్ చీఫ్ ద్రోహానికి పాల్పడ్డాడని పుతిన్ మండిపడ్డారు. రష్యా దక్షిణ నగరం రోస్తోవ్‌లో పరిస్థితి కాస్త ఉద్రిక్తంగానే ఉందని.. పరిస్థితిని అదుపులోకి తెస్తామని అన్నారు. రష్యాను వెన్నుపోటు పొడిచి ద్రోహానికి పాల్పడ్డాడని, దానికి శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు.
పుతిన్ ప్రసంగానికి ముందు రక్షణ మంత్రి.. వాగ్నర్ సైన్యంతో మాట్లాడారు. "మీరంతా మోసానికి గురయ్యారు. మిమ్మల్ని ఒక నేరంలోకి నెట్టేశారు" అని అన్నారు. వారంతా స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. వారి భద్రతకు ఎలాంటి ప్రమాదం ఉండదని చెప్పారు.

## రష్యాకు త్వరలో కొత్త అధ్యక్షుడు వస్తాడు

హైదరాబాద్ : వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటుతో ప్రస్తుతం రష్యాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ రష్యా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అధ్యక్షుడు పుతిన్ నిప్పులు చెరిగారు. తమ విషయంలో పుతిన్ పొరబడ్డారని, తాము దేశభక్తులమని ప్రిగోజిన్ అన్నారు. రష్యాకు కొత్త అధ్యక్షుడు వస్తాడని తెలిపారు.
తాము ఎవరికీ ద్రోహం చేయలేదని, అధ్యక్షుడు పొరబడ్డారన్నాడు. ఏ ఒక్కరు కూడా లొంగిపోవడం లేదని, ఎందుకంటే తాము ఈ దేశాన్ని అవినీతి, అబద్ధాలు, బ్యూరోక్రసీలో మగ్గిపోవాలని కోరుకోవడం లేదన్నారు. పుతిన్ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు.

## 26 ఏళ్ల తర్వాత ఈజిప్టులో అడుగుపెట్టిన భారత ప్రధాని.. ఘన స్వాగతం

**హైదరాబాద్** : భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈజిప్టులో అడుగుపెట్టారు. అక్కడ మోదీకి ఆ దేశ ప్రధాని ముస్తఫా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈజిప్టు సేనల గౌరవ వందనాన్ని స్వీకరించారు. 1997 తర్వాత భారత ప్రధాని ఈజిప్టులో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. మోదీ పర్యటన రెండు రోజుల పాటు కొనసాగనుంది. తన పర్యటనలో భాగంగా ఈజిప్టు, పాలస్తీనాల్లో ఉండి పోరాడి మరణించిన భారతీయ సైనికులకు మోదీ నివాళి అర్పించనున్నారు. అతి పురాన అల్ హకీమ్ మసీదును సందర్శిస్తారు. ఈజిప్టు ప్రధానితో ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. ఈ ఏడాది మన గణతంత్ర వేడుకలకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్ సిసి హాజరైన సంగతి తెలిసిందే. మోదీ పర్యటనకు ఈజిప్టు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది.

## టాలీవుడ్ మత్తువదలదా?

డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయిన కేపీ చౌదరి విచారణ ఇప్పుడు సంచలనంగా మారింది. హైదరాబాద్ సిటీలోని ప్రైమ్ ఏరియాలోని.. మూడు పెద్ద పెద్ద పబ్స్ లో.. కేపీ చౌదరి ఇచ్చిన పార్టీలకు వందల మంది సెలబ్రిటీలు హాజరయ్యారంట. అందులో సినిమా సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, కొంత మంది ఉన్నతాధికారులు ఉన్నారంట. ఇప్పుడు ఈ అంశం సంచలనంగా మారింది. ఆ మూడు పబ్స్ పై విచారణ దిశగా అడుగులు వేస్తున్నారు పోలీసులు. డ్రగ్స్ కేడీ కేపీ చౌదరి పార్టీలు ఇచ్చిన మూడు పబ్స్ కు నోటీసులిచ్చేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ పబ్స్ లో డ్రగ్స్ ఉపయోగించారా లేదా అనే అంశాన్ని తేల్చటానికి సిద్ధం అయ్యారు పోలీసులు. డ్రగ్స్? తీసుకున్న వారి లిస్టులో సినీ స్టార్లు, బిజినెస్? మెన్లు, రాజకీయ నాయకులు ఉన్నారనే వార్తలు రావటంతో.. పబ్స్ పై విచారణ అనేది సంచలనంగా మారింది. కేపీ చౌదరి పార్టీల్లో ఇద్దరు ప్రముఖ రాజకీయ నాయకులు డ్రగ్స్ తీసుకున్నారనే ఆరోపణలు బయటకు రావటం కలకలం రేపుతోంది. నిర్మాత కేపీ చౌదరి పోలీస్? కస్టడీలో దిమ్మతిరిగే నిజాలు బయటకు వస్తుండటంతో.. ఆయన కాల్? లిస్టుని చూసి సైబరాబాద్? పోలీసులు ఖంగుతింటున్నారు. గోవా నుంచి ముంబై వయా హైదరాబాద్? కేంద్రంగా కేపీ చౌదరి డ్రగ్స్? దందా సాగినట్లు గుర్తించారు.
ఈ క్రమంలో హయత్ నగర్? శివారులోని ఓ గోదాంలో డ్రగ్స్ తయారు చేసే యూనిట్?ని డీఆర్?ఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి వారం రోజుల్లో 41ఏ కింద నోటీసులిచ్చేందుకు న్యాయ సలహాలు? తీసుకుంటున్నారు పోలీసులు. డ్రగ్స్ తయారీ, సరఫరా, డ్రగ్స్ వినియోగం అనే మూడు కోణాల్లో ఎస్ఓటీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హైటెక్? సిటీ సమీపంలోని ఓ ప్రముఖ హోటల్లో సెలబ్రిటీ పార్టీలో పాల్గొన్న.. తెలంగాణకు చెందిన 312 మంది సెలబ్రిటీల్లో ఎంత మంది డ్రగ్స్ తీసుకున్నారు అనేది ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది.
కేపీ చౌదరి ఇచ్చిన పార్టీలకు 700 మంది ప్రముఖులు హాజరుకాగా.. అందులో 312 మంది తెలంగాణకు చెందిన వారు అయితే.. మిగతా వాళ్లు ఏపీ రాష్ట్రానికి చెందిన వారంట. దీంతో విచారణలో విజయవాడ స్పెషల్?టీమ్స్ సహాయం తీసుకుంటున్నారు. విజయవాడ, హైదరాబాద్?కి చెందిన రియల్టర్లు, బిజినెస్ మెన్లతో వాట్సప్ గ్రూప్ లో ఉన్న ప్రముఖులెవరు.. డ్రగ్స్?పెడ్లర్లతో టచ్ లో ఉన్న గ్యాంగ్ లిస్ట్?లోఉన్నవారెందరు అనే కోణాల్లో లోతుగా విచారిస్తున్నారు పోలీసులు. తీగ తాగారు.. ఇప్పుడు డొంక కదిలింది.. అది ఎంత దూరం వెళుతుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.

# ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- ముదిరాజులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా
- ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ని భర్తరాఫ్ చేయాలని డిమాండ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముదిరాజు బిడ్డ అయిన విలేఖరిపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన దాడికి నిరసనగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా నాయకులు ఆందోళన చేసి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దాహనం చేయడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో ముదిరాజ్ బిడ్డ అయిన మీడియా ప్రతినిధి పై దౌర్జన్యం చేసి ముదిరాజులను అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ని తక్షణం ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. 24 గంటలు గడిచేలోపు యావత్ ముదిరాజులకు క్షమాపణ చెప్పని యెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని, కౌశిక్ రెడ్డి ఇంటిని,ఆఫీసుని ముట్టడి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కృపా సాగర్ ముదిరాజ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోమ నర్సింగ్ రావు ముదిరాజ్, ఐలయ్య ముదిరాజ్, పోకల రవి ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్ , కాసుల రవి ముదిరాజ్,పంతుల శ్రీనివాస్ ముదిరాజ్, చిక్కుడు నరసింహ ముదిరాజ్, సాయి ముదిరాజ్, బాలరాజు ముదిరాజ్,బొబ్బిలి యాదగిరి ముదిరాజ్, మరియు జవహర్ నగర్ ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగతుర్తి ప్రగతి నివేదక సభకు వేలాదిగా తరలిరండి- కంచర్ల



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో తుంగతుర్తి ప్రగతి నివేదక సభ ఈనెల 27న నిర్వహించినట్లు తెలిపారు. ఈ సభకు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు సభను విజయవంతం చేయవలసిన అవసరం మనందరికీ ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మండల ఎంపీపీ దర్శనాల అంజయ్య, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ జిల్లా కోఆర్డినేటర్ తీపిరెడ్డి మేఘారెడ్డి, మోత్కూర్ మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మండల కోఆప్షన్ నెంబర్ మాదాని ఆంథోని, స్థానిక సర్పంచ్ బాలె%శీ%ల త్రివేణి దుర్గయ్య, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలెంల విద్యాసాగర్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ లోగో ఆవిష్కరణ




**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జేఏసీకి సంబంధించిన లోగోను సభ్యుల సమక్షంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా జేఏసీ చైర్మన్ వీ. ఎన్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీ. ఎన్ రాజు మాట్లాడుతూ... ఎల్బీనగర్ లో జర్నలిజాన్ని నమ్ముకొని అనేక మంది పాత్రికేయులు నిరంతరం శ్రమిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఎల్బీనగర్ లో కూడా వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేయడంలో త్వరగా అమలు జరగడానికి పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీకి రిజిస్ట్రేషన్ నెంబర్ (567/2023) వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తూ.. ఇక నుంచి ప్రతి విషయంలో జర్నలిస్టు కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా కూడా జేఏసీ అండగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల కోసం జేఏసీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని అలాగే వాటితో పాటు జర్నలిస్టులకు కూడా సమస్యలు ఉన్నాయన్నారు. వీటిలో సొంత ఇల్లు లేకపోవడం ప్రధాన సమస్య అన్నారు. ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాటం నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# బీఎస్పీ నాయకుల రౌడీ ఇజం...దళిత కుటుంభం పై దాడి..





**ప్రాణాపాయం లో కొత్త థామస్.....**


**జనగామ 24 జూన్ (శుభ తెలంగాణ)**ఆలేరు నియోజకవర్గ బీఎస్పీ నాయకులు కొమ్ము ప్రకాష్ ముఠా ఆగడాలు మూడు పువ్వులు ఆరు కాయలు అనే రీతిలో ఉంది మాజీ పోలీస్ అధికారి ఆర్.ఎస్ పి నీడలో తమ ఆగడాలు జోరు అందుకున్నవి. శనివారం నాడు కొమ్ము ప్రకాష్ ముఠా బొందుగుల గ్రామానికి చెందిన కొత్త థామస్ దంపతుల పై దాడికి పాల్పడగా కొత్త థామస్ ప్రాణాపాయ స్థితిలో జనగామ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నాడు,అతని భార్య చెంద్రకళకి గాయాలు కావడం తో నడవలేని స్థితిలో ఉన్నది. కొత్త చెంద్రకళ కు కొమ్ము ప్రకాష్ కు మధ్య భూమి వివాదం ఆలేర్ కోర్టులో నడుస్తుంది కొత్త థామస్ కి చెందిన వారసత్వ భూమిని కొమ్ము ప్రకాష్ తన పెరుపైన రిజిష్టర్ చేసుకున్నారు భూమి ఖాళీ చేసి ఇవ్వాలని కొత్త థామస్ కుటుంబ పై కొమ్ము ప్రకాష్ కొంత కాలంగా బెదిరింపులకు పాల్పడుతున్నాడు. గత ఏప్రిల్ నెలలో కొమ్ము ప్రకాష్ ముఠా తమ పై దాడి చేసింది అని కొమ్ము ప్రకాష్ నుండి తమకు ప్రాణహని ఉన్నది అని థామస్ కుటుంభం ఏప్రిల్ 26 తారిఖున రాచకొండ పోలీస్ కమిషనర్ కి పిర్యాదు చేసింది. కమిషనర్ ఆదేశాలతో ఆనాటి రాజపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి నామమాత్రంగా ప్రకాష్ పై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి పై కూడా చెంద్రకళ కమిషనర్ కి పిర్యాదు చేయడం జరిగింది.

శనివారం నాడు ఉదయం సుమారు 11 గంటల సమయంలో కొమ్ము అనుచరులు థామస్ సాగు చేస్తున్న భూమిలోకి ప్రవేశించి తన పంట పోలాన్ని నాశనం చేస్తుండగా చెంద్రకళ కొమ్ము ప్రకాష్ ముఠాని చూసి భయపడి పోయి పోలీస్ హెల్ప్ 100 కి కాల్ చేసి చెప్పిన పోలీస్ వారు రాలేదు మూడు సార్లు పోలీస్ వారిని రక్షించమని వేడుకున్న పోలీస్ వారు దరిదాపుల్లోకి రాలేదు. కొత్త తామస్ మరియు చెంద్రకళ పై ప్రకాష్ అనుచరులు కర్రలతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. దానితో థామస్ దంపతులు స్పృహ తప్పి పడిపోయిన తరువాత కొమ్ము ప్రకాష్ ముఠా నిసిగ్గుగా చెంద్రకళ సాగు చేస్తున్న భూమిని చదును చేయడం,పశువుల కొట్టాన్ని నెల మట్టం చేయడం జరిగింది. ఒక స్థానిక విలేఖరి జరిగిన విషయం పై యాదగిరి గుట్ట ఏసిపి వారితో చెప్పగా అప్పుడు అంబులెన్స్ ను పంపి థామస్ దంపతులను జనగామ ఆసుపత్రికి పంపడం జరిగింది.

## నాకు ప్రాణరక్షణకల్పించండి....

### రాచకొండ కమిషనర్ కు దళితమహిళ పిర్యాదు..




**యాదాద్రి భువనగిరి జిల్లా,ఏప్రిల్ 26,(శుభ తెలంగాణ)**
యాదాద్రి భువనగిరి జిల్లా బీఎస్పీ నాయకుడు కొమ్ము ప్రకాష్ మరియు అతని అనుచరుల నుండి తనకు తన కుటుంబానికి రక్షణ కల్పించాలి అని బొందుగుల గ్రామానికి చెందిన దళిత మహిళా రాచకొండ పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించింది.భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన కొత్త చెంద్రకళ తన కుటుంబానికి చెందిన ఉమ్మడి ఆస్తి వివాదాన్ని పరిష్కరించడం కోసం పెద్ద మనుషులుగా ఉన్న బీఎస్పీ నాయకుడు కొమ్ము ప్రకాష్ ను ఆశ్రయించగ సదరు ప్రకాష్ వివాదం లో ఉన్న ఆస్తిని తన మామ ద్వారా తన పేరుపైన రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు,అనంతరం భూమి కాళీ చేయాలి అని వత్తిడి చేయగా చెంద్రకళ స్థానిక ఆలేర్ కోర్టులో దావా వేయడం తో కొమ్ముప్రకాష్ తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడ్డాడు ఆ విషయమై చెంద్రకళ తనకు రక్షణ కల్పించాలి అని జిల్లా కలెక్టర్లు మరియు మీడియా వారికి తెలిజేయడంతో తమ పరువు పోయిందని తన అనుచరులతో బుధవారం నాడు చెంద్రకళ కుటుంబం పై దాడికి పాల్పడ్డాడు దానికి సంభందించి రాజపేట పోలీస్ స్టేషనులో పిర్యాదు చేయగా వారు పట్టించుకోవడం లేదని కమిషనర్ కి తెలిపారు.

# ప్రజల ఆశీర్వాదంతో గెలిచినవాడిని ..బాల్కొండ అభివృద్ధిని ఎవరు ఆపలేరు





- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- కేసిఆర్ సహకారంతో 114 కోట్లతో బాల్కొండ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చేసుకున్నాం
- అభివృద్ధి కోసం కష్టపడుతున్న నన్ను కమిషన్లు తిన్నవని నిరాధార ఆరోపణలు చేస్తున్నరు..?
- గంజాయి అమ్ముతున్నరని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు
- నా మీద ఆరోపణలను నిరూపించాలి..లేకుంటే ముక్కు నేలకు రాయాలి
- ప్రజలు కూడా అభివృద్ధి చేసే వారు ఎవరో...రెచ్చగొట్టే వారెవరో దయచేసి గమనించాలి

**శుభ తెలంగాణ :**బాల్కొండ మండలంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

బాల్కొండ మండల కేంద్రంలో 50 లక్షల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం,నూతనంగా నిర్మించిన కేజిబివి స్కూల్ ప్రారంభోత్సవం(వన్నెల్ రోడ్),కిసాన్ నగర్ గ్రామంలో బాల్కొండ నుండి ముప్కాల్ వరకు 1.3కోట్ల వ్యయంతో బి.టి రోడ్ పునరుద్ధరణ,నాగాపూర్ నుండి గోదావరి రివర్ వరకు 1.15 కోట్ల వ్యయంతో బిటి రోడ్ ఫార్మేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు...**

తాను ఉండగా బాల్కొండ అభివృద్ధిని ఎవరు ఆపలేరని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు అడ్డు వచ్చిన అబివృద్ధి ఆగే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. సీఎం కేసిఆర్ గారి సహకారంతో 114 కోట్లతో బాల్కొండ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చేసుకున్నామని గణాంకాలతో సహా మంత్రి వివరించారు. తాను అభివృద్ధి కోసం తాపత్రయ పడుతుంటే బీజేపీ,కాంగ్రెస్ నేతలు నా మీద ఆరోపణలను వారంలో నిరూపించాలి..లేకుంటే ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా అభివృద్ధి చేసే వారు ఎవరో...రెచ్చగొట్టే వారెవరో దయచేసి గమనించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ మాయ మాటలు నమ్మితే గోస పడతామని వివరించారు. బీజేపీ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం గ్యాస్,పెట్రోల్,డీజిల్,ఉప్పు,పప్పు,నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యులను గోస పెడుతున్నారని గుర్తు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వాటర్ వర్క్స్, ఎస్.ఎన్.డి.పి అధికారులతో సమావేశం..

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి...

**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలలో ఎస్.ఎన్.డి.పి వాటర్ వర్క్స్ పనులు వేగవంతం చేయాలని అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులు కాలనీవాసులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వర్షాకాలం ప్రారంభం కావడంతో యుద్ధ ప్రాతిపదిక్కిన పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు వెంకటరమణ కాలనీ నందు పనుల్లో వేగం పెంచాలి, భీమానగర్ దగ్గర పనులు రెండు మూడు రోజుల్లో ప్రారంభించాలని వివరించారు. పెండింగ్లో ఉన్న అన్ని పనులు ఇతర అధికారులచే సమీక్షా సమావేశం నిర్వహించి ఎలాంటి ఆలస్యం లేకుండా చేయాలని కోరారు. కొన్నిచోట్ల ఎస్.ఎన్.డి.పి పనుల్లో భాగంగా జలమండలికి సంబంధించిన వాటర్ పైప్లైన్ ధ్వంసం కావడం జరిగింది. పనుల్లో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి కొంచెం జాగ్రత్త పాటిస్తూ పనులు చేయాలని తెలిపారు. పనుల్లో అక్కడక్కడ కొన్ని గ్యాప్స్ ఏర్పడడం జరిగింది. ఇబ్బందులు రాకుండా వాటిని సరిచేయాలని తెలిపారు. పనులను జలమండలి అధికారులు ను కూడా భాగస్వామి చేస్తూ పనులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కొత్త ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ 10బి వాటర్ వర్క్స్ మేనేజర్ వినోద్, ఎస్.ఎన్.డి.పి అధికారులు కృష్ణయ్య, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ అంబులెన్స్ ను ప్రారంభించిన: విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి...




**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :** సరూర్ నగర్ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబులెన్స్ ను ప్రారంభించి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సమాజ సేవలో రెడ్ క్రాస్ సొసైటీ పాత్ర ఎంతో గొప్పదని,ప్రచారాలకు దూరంగా సేవే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సేవలు చేస్తున్న వారికి ప్రభుత్వం పరంగా ఎలాంటి సహకారం కావాలన్నా అందివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై కేజ్ వీల్స్ తో తిరగడం చట్టరీత్యా నేరం - బాల్కొండ ఎస్సై కే.గోపి




**శుభ తెలంగాణ :** రోడ్లపై కేజీ వీల్స్ తో వాహనాలు నడపవద్దని బాల్కొండ పోలీస్ స్టేషన్ ఎస్సై కే .గోపి తెలిపారు. శనివారం పోలీస్ శాఖ అధ్వర్యంలో ఆటోకు ఫ్లెక్సీ బిగించి బాల్కొండ ప్రధాన రహదారుల వెంబడి మైక్ స్పీకర్ తో ప్రచారం చేశారు. ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చుతో వేసిన రోడ్లు కేజీ వీల్స్ నడపడం వల్ల త్వరగా చెడిపోతాయని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. ఎవరైనా ట్రాక్టర్లకు కేజీ వీల్స్ బిగించి రోడ్లపై తిరిగితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ క్షేత్రాల పనుల అనంతరం కేజీ వీల్స్ కు పట్టిలు బిగించి రోడ్లపై తిరగాలని బాల్కొండ ఎస్సై కే .గోపి తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర కోరారు.



**శుభ తెలంగాణ :** ఈరోజు చిట్యాల గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు విధిగా ఇన్సూరెన్స్ సౌకర్యం నమోదు చేసుకోవాలని అన్నారు.
గౌరవ శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు శాఖ మంత్రి గారు తన ట్రస్ట్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ కోసం కార్మికుని వాటా కింద 10రూపాయలు చెల్లించినట్లయితే, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ స్వంతగా 100 రూపాయలు కార్మికుని వాటా కింద ఆన్లైన్ లో చెల్లించి సభ్యత్వ గుర్తింపు కార్డును అందించడం జరుగుతుందని తెలిపారు.
గౌరవ సీఎం కెసిఆర్ గారు కార్మికులు పక్షపాతిగా పనిచేస్తూ త్వరలో ఎలక్ట్రికల్ బైక్ లను కూడా కార్మికులకు అందించడం జరుగుతుందని అన్నారు.
??ఈ కార్యక్రమంలో గ్రామ %దీ=ూ% పార్టీ అధ్యక్షులు కొల్లూరి రమేష్,గ్రామ %దీ=ూ% కార్మికసెల్ అధ్యక్షులు ఆకుల వెంకన్న, కార్యదర్శి ఈదురు మల్లేష్, మాజీ వార్డు సభ్యులు ఈదురు సోమల్లు, ఈదురు వెంకటయ్య,కొయ్యేడి యాకయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు దేశెట్టి మహేష్, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు పిట్టల రాములు, ఈదురు వెంకన్న, వార్డు సభ్యులు గుంటుక కుమార్, సీఐటీయూ సంఘం తాపీ మేస్త్రిల అధ్యక్షులు గుంటుక కుమారస్వామి,రాపోలు వీరయ్య,మొగలగాని సతీష్, పాక శ్రీనివాస్,మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు ఈదురు భిక్షం,ఈదురు యాకయ్య,నారాబోయిన వెంకటనారాయణ,కందుల రాములు,ఈదురు పరశు రాములు,ఎండి మైభాష,ప్లంబర్ల సంఘం అధ్యక్షుడు ఆవుల కృష్ణమూర్తి,ఆవుల రామచంద్రు,కోట రమేష్, ఎండి యాకూబ్,మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు దేశెట్టి సోమయ్య,వర్రె వెంకన్న వల్లపు శేఖర్,గుంటుక శ్రీనివాస్,ఈదురు అశోక్, ఈదురు నవీన్,ఇతర కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మైసమ్మ తల్లి మహోత్సవానికి హాజరైన:- యం ఎల్ ఏ



**శుభ తెలంగాణ :** తిరుమలగిరి మండల తొండ గ్రామం లో జరిగిన పెద్ద మైసమ్మ తల్లి మహోత్సవానికి హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొండ గ్రామ ప్రజనుద్దేశించి అమ్మ వారి ఆశీస్సులతో పాడిపంటలు మరియు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమరుకుంద స్నేహిలత టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి తొండ గ్రామ పెద్దలు మరియు ధూపట్టి రవీందర్ సందీప్ మీద సురేష్ చేరిపోతుల శ్రీకాంత్ కందుకూరి బాబు ఎల్లంల మహేష్ దయా యాదవ్ వెంకట్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గోదావరి జలాలు బయ్యారం చెరువుకు వచ్చే దాకా పోరాడుతాయిఅఖిలపక్షం

- అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దశల వారి ఆందోళనలు
- భారీ బైక్ ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా జాయింట్ కలెక్టర్ కి మెమోరడం





**మహబూబాబాద్ జిల్లా బయ్యారం శుభ తెలంగాణ** :అఖిలపక్షం రైతు సంఘాల ఆధ్వర్యంలో మండలానికి గోదావరి జలాల సాధన,బయ్యారం చెరువు,తులారం ప్రాజెక్టు అభివృద్ధికై కొనసాగుతున్న దశల వారి ఆందోళనలో భాగంగా శనివారం భారీ బైక్ ర్యాలీ, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి బయ్యారం చెరువును తెలంగాణ ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అలుగుబడే బయ్యారం చెరువుగ గుర్తింపు ఉన్న చెరువును అభివృద్ధి చేయకపోవడం దారుణమని అన్నారు. గోదావరి నీళ్లు బయ్యారం చెరువుకు అందించే వరకు అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో దశలవారి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌని ఐలయ్య, మంద రాజయ్య, ముల్కూరు జగ్గన్న నందగిరి వెంకటేశ్వర్లు, కంబాల ముసలయ్య, నాం బాబురావు, కొత్త వినయ్ బాబు, ఎస్ కే సైదులు, ప్రజా సంఘాల నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి.

- రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య.
- రజక వృత్తిదారుల సంఘం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి.





**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే ప్రభుత్వ పథకాలలో రజక వృత్తిదారులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక తొర్రూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్ కు రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పున్నం సారయ్య మాట్లాడుతూ రజక వృత్తిదారులు వృత్తిని కోల్పోయి వలస వెళ్లి పట్టణాలలో కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకు వెల్లదీస్తున్నారని అలాంటి రజక వృత్తిదారులను గుర్తించి ప్రభుత్వం అందజేసే పథకాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దోబీగాట్ల నిర్మాణాలు ప్రతి గ్రామంలో మంజూరు చేసి ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రజక వృత్తిదారులు ఇండ్లు లేక కిరాయి ఇళ్లలో నివసిస్తూ కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రజక వృత్తిదారులందరికీ రెండు పడకగదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కులవృత్తిదారులకు రుణాలు మంజూరు చేసే నిర్ణీత గడువులో సర్వర్ డౌన్ల కారణంగా దరఖాస్తు చేసుకోలేకపోయారని.. మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి సమయాన్ని కేటాయించాలని ఆయన కోరారు. వినతి పత్ర%శీ% స్వీకరించిన తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మీ సమస్యలను జిల్లా కలెక్టర్.. ప్రభుత్వ దృష్టికి తెలియజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల సోమయ్య, పొడగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ పాడి కౌశిక్ రెడ్డి

**కనుకుంట్ల నరేష్ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పెద్దవంగర**



**పెద్దవంగర మండల శుభ తెలంగాణ** :ముదిరాజుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి అని మహబూబాబాద్ జిల్లాలోని పెద్దవంగర మండలంలోనీ లిపెద్దవంగర మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కనుకుంట్ల నరేష్ ముదిరాజు గారు తీవ్రంగా ఖండియడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలోని అత్యధికంగా జనాభా గలిగిన ముదిరాజులను కించపరిచే విధంగా మాట్లాడిన తెలంగాణ శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముదిరాజులకు క్షమాపణ కోరాలని లేని యెడల యావత్ ముదిరాజుల లిఅగ్రహానికి గురికావాల్సి వస్తుంది ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని ముదిరాజులు పెద్దవంగర మండలంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ముదిరాజులు పాల్గొనడం జరిగింది

# కేవైసీ పెండింగ్ లో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్

**మెదక్ జిల్లా శుభ తెలంగాణ :** మండల పరిధిలో ఉన్న కేవైసీ పెండింగ్ లో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ రైతులకు సూచించారు శనివారం మండలంలోని బొడ్మాట్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కేవైసీ కార్యక్రమాన్ని పరిశీలించి అవగాహన కల్పించారు, మండలంలో తొమ్మిది వందలకు పైగా రైతులు కేవైసీ చేయించుకోవాల్సి వారు ఉన్నారని తెలిపారు కే వై సీ చేయించుకుంటేనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న 14వ విడత డబ్బులు వారి ఖాతాలలో జమ చేయబడును అని సూచించారు. ఈ కేవైసీ చేయించుకుని పక్షాన రైతుల ఖాతాలను పూర్తిగా తొలగించబడుతుంది గ్రామాల్లోని రైతులు అందరూ అవగాహన కలిగి ఉండి ఈనెల 30వ తారీకు వరకు చేయించుకోవాలి. రైతులకు ఇది చివరి అవకాశం అని గ్రామంలోని ప్రజా ప్రతినిధులైన సర్పంచులు ఎంపీటీసీలు



రైతుబంధు సమితి అధ్యక్షులు రైతులకు అవగాహన కల్పించాలి ఇందులో ఏఈఓ లక్ష్మి మరియు తథతిరులు ఉన్నారు

# రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో బోరు మోటర్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్.



**శుభ తెలంగాణ :):** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలో ప్రాథమిక పాఠశాల అవసరాల కోసం బోరు మోటర్ కు కనెక్షన్ ఇచ్చి కొబ్బరికాయ కొట్టి గ్రామ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి స్విచ్ ఆన్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం బోరు మోటర్ ను బిగించి వారికి తాగునీటిని,చేతులను కడుక్కోవడానికి నీటిని అందిస్తున్నామని,స్కూలు కొత్త బిల్డింగ్,డైనింగ్ హాల్ ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం,ఉపాధ్యాయులు బసవయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ తొర్రూరు శ్రేణులు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దగాని సోమయ్య

**శుభ తెలంగాణ :** లేడీ సూపర్ స్టార్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ సినీ నటి విజయశాంతి గారి జన్మదినం సందర్భంగా ఈరోజు తొర్రూరు బీజేపీ శ్రేణులు ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ కమలం జెండా ఎగురవేసే



విధంగా బీజేపీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని, తనుకూడా సమయం ఇచ్చి బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ఆరోపణలు నిరూపించకుంటే తగిన మూల్యం చెల్లిస్తారు

- మీడియా మిత్రులు తప్పుడు వార్తలు ప్రచురించరాదు...!
- అవినీతిపై ఆధారాలుంటే దేనికైనా సిద్ధమే...!

**శుభ తెలంగాణ :**స్థానిక చిన్న గూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు కక్ష గట్టుకొని విలేకరులమైన మాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ గాడిపెల్లి (శ్రీశైలం, మురారి,రమేష్,(రవి) లను ప్రోత్సహిస్తూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాపై అసత్య ఆరోపణలు,నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మా ప్రతిష్టకు భంగం కలిగించటమే కాకుండా మమ్ము ఎంతో మనోవేదనకు గురి చేసినందున వారిపై వారిని ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలకు పూనుకుంటూ ఒకవేళ మాపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఒకవేళ నిరూపించకుంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోయిని నరేంద్ర, గంగాధర్ అనిల్, గుర్రం నరేష్, జినక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు అండగా నిలబడుతున్న ఎమ్ఈవో వెంటనే సస్పెండ్ చేయాలి



**శుభ తెలంగాణ ::**విద్యా హక్కు చట్టాన్ని కుంగలో తొక్కి విద్యని వ్యాపారం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ డిమాండ్ చేశారు.ఈ రోజు ఏఐఎస్ఎఫ్ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో గార్లలో అదిక ఫీసులు వసులు చేస్తూ ఎటువంటి పర్మీశన్ లేకుండా పుస్తకాలను విక్రయిస్తున్న నిర్మలా స్కూల్ గుర్తింపు ని రద్దు చేయాలని నిర్మల పాఠశాల నడిపిస్తున్న బక్ స్టాల్ ఎదుట నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ మాట్లాడుతూ నిర్మల స్కూల్ చేస్తున్న విద్యవ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.విద్యరంగ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని తెలిపారు.విద్యార్దుల తల్లిదండ్రులకు యాజమాన్యం మా పాఠశాలలో చదివే విద్యార్థులు మేము నడిపిస్తున్న బుక్ స్టాల్ లోనే బుక్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని అన్నారు.లేని యడల విద్యార్థులకు టీసిలు ఇస్తామని బెదిరిస్తున్నారని అన్నారు.విద్యారంగాన్ని వ్యాపారం చేస్తున్న సంబంధించిన ఎమ్ఈవో పట్టించుకోవడం లేదని అన్నారు.పట్టించుకోక పోగ పాఠశాల యాజమాన్యం కి వత్తాసు పలుకున్నారని అన్నారు.విద్యారంగాన్ని పట్టించుకోని ఎమ్ఈవో ని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నాం.ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలను అరికట్టడానికి %ణజూ% గారు ఒక ప్రత్యేక కమిటీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గార్ల నిర్మల స్కూల్ లో అదిక ఫీసులు వసూలు చేస్తున్నారని విద్యార్దుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అందుకే నిర్మల స్కూల్ గుర్తింపుని రద్దు చేసి స్కూల్ ని సీజ్ చెయ్యలని అన్నారు.లేని యెడల పెద్ద ఎత్తున ఆందోలను చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్,ముంగి శరత్,దొడ్ల రాంబాబు,ఇరుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యాధిపై అవగాహన



**చిలకలూరిపేట,శుభ తెలంగాణ :** మలేరియా వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ ఆధ్వర్యంలో మద్దినగర్ సచివాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ కీటక జనిత వ్యాధులపై, మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి వాటి నివారణ గురించి వివరించారు. దోమకాటు వలన మలేరియా, డెంగీ, చికున్ గున్యా, బోదకాలు, మెదడువాపు తదితర వ్యాధులు వస్తాయని వివరించారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com